క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మద్దూర్:మండలంలోని 132సబ్‌స్టేషన్‌లో మంగళవారం మరమ్మతుల కారణంగా ఉదయం 6నుంచి 9గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ మహేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపా రు. సబ్‌స్టేషన్ పరిధిలోని మద్దూర్, పల్లెర్ల, మోమినాపూర్, దోరెపల్లి, గోకుల్‌నగర్, కొత్తపల్లి, గుం దుమాల్ సబ్‌స్టేషన్‌లలో ఉన్న గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



మాగనూర్: క్రీడాలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటుందని ఓబ్లాపూర్ గ్రామసర్పంచ్ నారాయణ అన్నారు. సోమవారం గ్రామంలోని కబడ్డీ క్రీడాకారులకు దుస్తులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలతో నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవచ్చని అన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, నేటి ఓటమి, రేపటి విజయానికి నాంది అని అన్నారు.

సీఈఐఆర్‌తో సెల్‌ఫోన్ రికవరీ



నర్వ: మండలంలోని పాథర్చేడ్ గ్రామానికి చెందిన మంగలి రాము అనే బాధితుడు పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను సోమవారం ఎస్‌ఐ కురుమయ్య బాధితుడికి అప్పగించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాధితుడు ఈ నెల 18న, సెల్‌ఫోన్ పోగొట్టుకోవడంతో సీఈఐఆర్ పోర్టల్‌లలో నమోదుచేసి ఫిర్యాదు చేయడంతో సెల్‌ఫోన్‌ను పట్టుకుని బాధితుడికి అప్పగించామన్నారు.

విద్యుత్ స్తంభానికి మంటలు



మరికల్: మండల కేంద్రంలోని రాయిచూర్ రోడ్డు పక్కన విద్యుత్ స్తంభానికి సోమవారం ప్రమాదవశాత్తు మంటలు అంటుకున్నాయి. సర్పంచ్ గోవర్దన్ ఇంటి సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభం వద్ద అక్కడ నివాసం ఉంటున్న కాలనీవాసులు చెత్తచేదారం వేసి నిప్పు పెట్టారు. స్తంభం వద్ద టెలిఫోన్ కెబుల్ తీగలు ఉండటంతో మంటలు స్తంభం చుట్టూ వ్యాపించాయి. వెంటనే తెరుకున్న గ్రామస్తులు ట్రాన్స్‌కో సిబ్బందికి సమాచారం ఇచ్చి విద్యుత్ సరఫరాను నిలిపివేయించారు. వెంటనే అక్కడకు చేరుకున్న సిబ్బంది నీటితో మంటలు ఆర్పడంతో పెను ప్రమాదం తప్పింది. టెలిఫోన్ కెబుల్ తీగలు పూర్తిగా కాలి బుడిదగా మారాయి.

బైక్ అదుపుతప్పి వ్యక్తికి గాయాలు

ఊట్కూర్:ద్విచక్రవాహనం అదుపుతప్పి రాఘవేందర్‌రెడ్డి అనే వ్యక్తికి గాయాలైన సంఘటన సోమవారం సాయంత్రం మండల శివారులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా.. నారాయణపేట మండలంలోని బండగొండ గ్రామానికి చెందిన రాఘవేందర్‌రెడ్డి భార్యతో కలిసి మక్తల్‌కు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా ఊట్కూర్ శివారు వద్ద అదుపుతప్పి కిందపడడంతో వారికి స్వలగాయాలైయ్యాయి. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్సలు నిర్వహించి 108వాహనంలో పేటఏరియా ఆస్పత్రికి తరలించారు. పోలీస్‌సిబ్బంది విజ య్, బషీర్ అహ్మద్ పంచనామ నిర్వహించారు.

కలప పట్టివేత

ధన్వాడ:టాస్క్‌ఫోర్స్‌పోలీసులదాడులలో అక్రమంగా తరలిస్తున్న కలపను పట్టుకొని ఫారెస్ట్ బీట్ అధికారి నవీన్‌కి అప్పగించారు. సోమవారం మండలంలోని రామకిష్టాయిపల్లి శివారులోని ఫారెస్ట్‌నుంచి అక్రమంగా కలప తరలిస్తు కనిపించడంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకుని ఫారెస్ట్ అధికారులకు అప్పగించారు.



భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు



మాగనూర్‌లో చర్చిలో క్రైస్తవులు, ప్రజాప్రతినిధులు

మద్దూరు: క్రిస్మస్ పర్వదినాన్ని క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలోని మోదడిస్ట్, జేసీపీఎం చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ మేరకు.. ఫాస్టర్లు బి. చంద్రశేఖర్, అనిల్‌కుమార్ క్రిస్మస్ సందేశాన్నిచ్చారు. అనంతరం సర్పంచ్ అరుణ, సంఘం పెద్దలు మొగులప్ప, పాండు, మహేందర్, బాలప్ప రాములు, భీములు, కన్కప్ప, చందు కలిసి క్రిస్మస్ కేక్‌కట్‌చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే మద్దూరులోని జేసీపీఎం చర్చిలో దాదాపు 22మంది పేదలకు, దుస్తులను సర్పంచ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. వీటిని జేసీపీఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో పంపిణీ చేసినట్లు ఫాస్టర్ అనిల్‌కుమార్ తెలిపారు. మండలంలోని నాగిరెడ్డిపల్లిలో ఫాస్టర్ ఆశీర్వాదం క్రిస్మస్ కేక్‌ను సంఘం పెద్దలతో కలిసి కేక్ కట్‌చేశారు. మండలంలోని ఆయా గ్రామాల్లో క్రిస్మస్‌ను ఘనంగా నిర్వహించారు.

మాగనూర్: మండలకేంద్రంలోని ఉజ్జెల్లి, పర్మన్‌దొడ్డి తదితర గ్రామాల్లో క్రిస్మస్ వేడుకల సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో క్రిస్మస్‌ను పురస్కరించుకుని ప్రభుత్వం నుంచి వచ్చిన కానులకను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. అనంతరం ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వాకిటి శ్రీనివాసులు, సత్యనారాయణ, భరత్‌కూమార్, ఆనంద్‌గౌడ్, ఆంజనేయులు, వేణు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలో సోమవారం ఘనంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. మండలంలోని ఆయాగ్రామాల్లో చర్చిలలో ఫాస్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేసి వేడుకలను నిర్వహించారు. అనంతరం ఫాస్టర్ డేవిడ్ క్రిస్మస్ పండుగ విశిష్టతను తెలియజేశారు. అనంతరం భజనలు, మిఠాయిల పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సరోజా సమృద్ధి, బలరాం, రాజు తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్ద: మండలంలోని దామరగిద్ద, క్యాతన్‌పల్లి, కాన్‌కుర్తి తదితర గ్రామాల్లో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కేక్‌కట్‌చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల క్రైస్తవులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



ఊట్కూరులో కేక్ కట్ చేస్తున్న మత పెద్దలు



మద్దూరులో..

సమస్యలు పరిష్కరించడమే ధ్యేయం

• ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



నర్వలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

కృష్ణా: మండలంలోని గ్రామాల్లో ఉన్న ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం మండలంలోని ముడుమాల్‌లోని వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించి ఇబ్బందులను తొలగించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ బూడిద తాయమ్మ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజప్పగౌడ్, ఆనంద్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, శివరాం రెడ్డి, మారెప్ప, కారంపోడి శరణప్ప, నర్సింహులు, కృష్ణామూర్తి, వెంకటేష్ పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

మాగనూర్: మండల పరిధిలోని వడ్వాట్‌లో నిర్వహించిన శ్రీదత్త జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ నర్సింహులు, ఎంపీటీసీ సుదర్శన్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఆనంద్‌గౌడ్, రవీందర్, రాములు, దత్తు తదితరులు పాల్గొన్నారు.

నర్వ: రాష్ట్రం, నియోజకవర్గం సుభిక్షింగా ఉండేలా అభివృద్ధిచెందాలని ఏసు ప్రభువును ప్రార్థించాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం క్రిస్మస్ సందర్భంగా మండలంలోని కల్వాల్‌లో ఎంపీబీ చర్చిలో ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటుచేసిన కేక్‌ను కట్‌చేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల చర్చిల పాస్టర్‌లు, సర్పంచ్ పెద్దింటి సంధ్య, కల్వాల్ ఎంపీటీసీ సుధాకర్‌రెడ్డి, బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి, పోలీస్ జగన్‌మోహన్‌రెడ్డి, చెన్నయ్యసాగర్, వెంకటేశ్వర్‌రెడ్డి, సంజీవ రెడ్డి, డా.కృష్ణయ్య పాల్గొన్నారు.

వైభవంగా దత్తాత్రేయ స్వామి రథోత్సవం



రథాన్ని లాగుతున్న భక్తులు

మక్తల్: మండలంలోని మంతన్‌గోడ్‌లో దత్తాత్రేయ స్వామి రథోత్సవం సోమవారం సాయంత్రం 6గంటలకు వైభవంగా కొనసాగింది. అనంతరం భక్తులు స్వామివారి హోమం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం నుంచి స్వామివా రి రథాన్ని పల్లకిపై ఊరేగించి ప్రత్యేక పూజలు చేశారు. జెడ్పీచైర్‌పర్సన్ వనజ ఆంజనేయులుగౌడ్ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి రథాన్ని లాగి ప్రారంభించారు. ఈ రథోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ రవికుమార్ యాదవ్, గోపాల్‌రెడ్డి, తాయప్ప, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జలంధర్‌రెడ్డి, కొండయ్య, సర్పంచ్ మహదేవమ్మ, ఎంపీటీసీ బాల్‌రాంరెడ్డి, సుమిత్ర, ఉప సర్పంచ్ కృష్ణయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో దత్త జయంతి

దత్త జయంతి సోమవారం మండలంలోని వల్లబాపూరంలో దత్తక్షేత్రం వద్ద భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. 41రోజు మాలధారణ వేసిన భక్తుల దత్త జయంతి రోజు వితరణ చేశారు. ఆలయ చైర్మన్, సర్పంచ్ దత్తప్ప, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

యువత రాజకీయాల్లోకి రావాలి

• ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి



మరికల్‌లో కిట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

నారాయణపేట రూరల్: యువత రాజకీయాల వైపు అడుగులు వేస్తే అభివృద్ధికి కొత్త నిర్వచనం బయటకు వస్తుందని ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. పట్టణంలోని సీవీఆర్ భవన్‌లో సోమవారం శివన్న సైనం సభ్యుడి జన్మదిన వేడుకలను ఆమె దగ్గరుండి నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సన్మానించిన యువత జ్ఞాపికను అందించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండివేణుగోపాల్, కౌన్సిలర్ సలీం, సీనియర్ నాయకులు వకీల్ సంతోష్‌కుమార్, కోట్ల రవీందర్‌రెడ్డి, వెంకుగౌడ్, మైనోద్దిన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మరికల్: మండలంలోని మాధవరం, తీలేర్, మరికల్‌లో సోమవారం క్రిస్మస్ కిట్లను ఎమ్మెల్యే పర్ణికారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..క్రిస్మస్‌ను జరుపుకుంటున్న క్రైస్తవులు అందరికీ పండగా శుభాకాంక్షలు తెలిపారు. దేవదాస్, నాగేష్, డెవిడ్, రాజు, కృష్ణయ్య, లింకన్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీని కలిసిన తపస్ నాయకులు



నారాయణపేట రూరల్: పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి మండలిలో ప్రస్తావించాలని కోరుతూ బీజేపీ ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డిని సోమవారం తపస్ నాయకులు కలిసి విన్నవించారు. 317జీఓతో నష్టపోయిన టీచర్లకు న్యాయం చేసేవిధంగా కొత్త ప్రభుత్వానికి తెలిజేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీలు భర్తీచేసి పారిశుద్ధ్య చర్యలకు స్కావింజర్లను నియమించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శేర్‌కృష్ణారెడ్డి, సెక్రటరి నర్సింహ, మల్లికార్జున్, గుంపుబాలరాజు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ



అభిషేకం చేస్తున్న గురుస్వామి కుటుంబ సభ్యులు

నారాయణపేట రూరల్: మండలంలోని సింగారంలో అయ్యప్పస్వామి పడిపూజ సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అశోక్ గురుస్వామి స్వగృహంలో 18మెట్లపై గణనాథుడు, సుబ్రమణ్యేశ్వరుడితో కలిసి అయ్యప్పస్వామిని అలంకరించి గురుస్వాముల ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, కళశ పూజ, జ్యోతి ప్రజ్వలనతోపాటు మెట్లపై కర్పూరం వెలిగించి పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వాములు చేసిన పేటతుల్లి ఆటలు ఎంతో ఆకట్టుకున్నాయి. గురుస్వాములు వెంకట్రాములు, అశోక్ మాజీ కౌన్సిలర్ నారాయణమ్మ ఘనంగా సన్మానించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో రవికుమార్, శివరాజ్, బీమప్ప, రఘు, అంజి తదితరులు పాల్గొన్నారు.

ఉద్దాల ఊరేగింపు

ధన్వాడ: గున్ముక్లలో కడపరాయుడి జాతర ఉత్సవాలలో భగంగా స్వామివారికి ఏర్పాటు చేయనున్న ఉద్దాలను మండలంలోని కిష్టాపూర్‌లో దళితులు ప్రత్యేక పూజలు చేసి తయారు చేసిన ఉద్దాలను సోమవారం రాత్రి ఊరేగింపుగా రాంకిష్టాయపల్లి, మణిపూర్,ధన్వాడ, కంసాన్‌పల్లి గ్రామాల మీదుగా ఊరేగింపుతో స్వామివారికి ఏర్పాటుచేసేందుకు భక్తులు తీసుకెళ్లారు. వివిధ గ్రామాల ప్రజలు ఎద్దులబండ్లపై బారీసంఖ్యలో తరలివెళ్లారు.

వాజ్‌పేయి సేవలు చిరస్మరణీయం



నారాయణపేటలో వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నారాయణపేట రూరల్ : దేశమాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి సేవలు చిరస్మరణీయమని బీజేపీ రాష్ట్ర నాయకులు నాగురావునామాజీ, కొత్తకాపు రతంగపాండురెడ్డి అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేపట్టిన పథకాలు, సేవా కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. ప్రతి ఒక్కరూ వాజ్‌పేయిని ఆదర్శంగా తీసుకుని ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కంకణం కట్టుకున్నారని, రోడ్లు, కరెంటు సౌకర్యంపై దృష్టిసారించారని కొనియాడారు. సత్యాయాదవ్, రఘురామయ్యగౌడ్, నందునామాజీ, వెంకట్రాములు, గోపాల్, రఘుపాల్, రమేష్, కృష్ణ పాల్గొన్నారు.

మాగనూర్: మాజీ ప్రధాని భారతరత్న వాజ్‌పేయి జయంతిని మండల బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం బస్టాండ్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంపీపీ శ్యామలమ్మ మాట్లాడుతూ.. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కనకరాజు, నారాయణ, అశోక్‌గౌడ్, ప్రభు, సుమంత్, ఆంజనేయులుగౌడ్, వెంకటేష్ పాల్గొన్నారు.

నర్వ: మండలంలోని భారత మాజీ ప్రధాని అటల్ బీహారి వాజ్‌పేయి జయంతి సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెద్దింటి సంధ్య, ఉప సర్పంచ్ నర్సింహారెడ్డి, రవి, అయ్యన్న, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బొజ్జన్న తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా: భారత మాజీ ప్రధాని, భారతరత్న దివంగత అటల్ బిహారి వాజ్‌పేయి జయంతిని బీజేపీ నాయకులు సోమవారం మండలంలోని కున్సిగ్రామంలో ప్రధాన కూడలి వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శి నర్సప్ప, ఆంజనేయులు, డీకే కిష్టప్ప, తాయప్పగౌడ్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

మద్దూర్: భారత మాజీ ప్రధాని, భారతరత్న దివంగత అటల్ బిహారి వాజ్‌పేయ్ జయంతిని పురస్కరించుకొని శనివారం బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక వివేకానందా చౌరస్తాలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు భవాని శంకర్, నాయకులు డీకే భరత్, తలారి సాయిలు, బర్ల రవి, రాములు, కనకప్ప, శ్రీనివాస్‌గౌడ్

ఊట్కూరు: మండలంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం భారత మాజీ ప్రధాని, భారతరత్న దివంగత అటల్ బిహారి వాజ్‌పేయి జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ హన్మంతు, జయప్రకాశ్, రమేశ్, బాబు, శంకరప్ప, కనకప్ప ఆర్య, చందులాల్ తదితరులు పాల్గొన్నారు.

కోస్గి: మండలంలోని వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకొని ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వాస్పత్రి ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళుర్పించారు. స్థానిక ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి బంటు రమేష్, రాము, బీజేవైఎం నాయకులు వెంకట్రాములు, కిరణ్‌కుమార్, రమేష్, సురేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మద్దూర్‌లో



కోస్గిలో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు



నర్వలో

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



రవికుమార్‌ను సన్మానిస్తున్న నాగురావు

నారాయణపేట రూరల్: విద్యార్థులు, యువత చదువుతోపాటు క్రీడల్లో ప్రావిణ్యం సంపాధించి రాణించాలని, తద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటాలో చేరడానికి అవకాశం లభిస్తుందని బీజేపీ సీనియర్ నాయకులు నాగురావునామాజీ అన్నారు. ఇటీవల స్పోర్ట్స్ కోటా కింద ఇన్‌కాంటెక్స్ డిపార్ట్‌మెంట్‌లో ప్రభుత్వ ఉద్యోగం సంపాధించి బెంగుళూర్‌లో విధులు నిర్వహిస్తున్న పట్టణానికి చెందిన రవికుమార్‌ను సోమవారం శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నందునామాజీ, సెక్రటరీ రమణ, పీఈటీ తిరుపతయ్య పాల్గొన్నారు.

ఇంటింటికీ అయోధ్య పూజిత అక్షతలు



కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

కోస్గి: ఈ నెల 22న అయోధ్యలో జరగబోయే శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠాపనలో ప్రతి ఒక్కరికి భాగస్వా మ్యం కల్పించాలనే లక్ష్యంతో అయోధ్య రామ క్షేత్ర ట్రస్ట్ వారు ప్రత్యేకంగా పూజించిన అక్షతలు ఇంటింటికీ అందజేస్తున్నారని వీహెచ్‌పీ మండలఅధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి సూచించారు. ఈమేరకు సోమవారం మండలానికి అయోధ్య పూజిత అక్షతలు, కరపత్రాలు రావడంతో స్థానిక ప్రజాప్రతినిధులు, సంఘం నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ మేరకు ఆయా గ్రామాల ప్రతినిధులకు అక్షతలు అందజేశారు. జనవరి 1నుంచి 15వరకు అక్షతలు ఇంటింటికీ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

అయోధ్య కరసేవకులకు సన్మానం..

శ్రీరామ తీర్థక్షేత్ర–జన జాగరణలో భాగంగా 1992లో కార్యక్రమంలో పాల్గొన్న అయోధ్య కరసేవకులను సన్మానించి అక్షతలు అందజేశారు. మండల పరిధిలో ఏడుగురు కర సేవకులుండగా వారిలో ఇద్దరు మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులను సన్మానించారు. సన్మానం పొందిన వారిలో కార్కాన లాలప్ప, నాగరాజు, బీచ లక్ష్మీనారాయణ, చాకలి కృష్ణయ్య, బోయిని అనంతయ్య ఉన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మ్యాకల శిరీష, అన్న కిష్టప్ప, వార్ల విజయ్‌కుమార్, బంటు రమేష్, హరిశ్చంద్రారెడ్డి, చల్ల శ్రీరాములు, ప్రకాష్, రాంచందర్ పాల్గొన్నారు.

రాజమూర్ ఆంజనేయస్వామి ఉత్సవాలు



రాజమూర్ ఆంజనేయస్వామి ఆలయం

మక్తల్: మండలంలోని ఉప్పర్‌పల్లిలో రాజమూర్ ఆంజనేయస్వామి ఉత్సవాలు సోమవారం నుంచి ప్రారంభమైనట్లు ఆలయ పూజరి శ్యాంరావు తెలిపారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకం పూజకార్యక్రమాలు నిర్వహించారు. 26న స్వామివారి ప్రభోత్సవం, 27న తెల్లవారు జమున 7 గంటలకు రథోత్సవం, సాయంత్రం 6గంటలకు ఉట్ల కార్యక్రమం ఉంటుందని తెలిపారు. భక్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలని గ్రామ సర్పంచ్ శ్రావణి కోరారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

ఆత్మకూర్: పేదరిక నిర్మూలన కోసం కేంద్రప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, వైద్యాధికారి డాక్టర్ శరత్, వ్యవసాయాధికారి వినయ్‌కుమార్, ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ అబ్బాస్‌అలీ అన్నారు. సోమవారం మండలంలోని మోట్లంపల్లి, ఆరేపల్లి గ్రామాల్లో వికాసిత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామాల్లో ఉచిత వైద్యం, జన్‌ధన్, సురక్ష, కిసాన్‌సమ్మాన్ యోజన, అటల్‌పెన్షన్, ఆయుష్మాన్ భారత్ తదితర పథకాల గురించి ఎల్‌ఈడీ స్క్రీన్ ద్వారా అవగాహన కల్పించారు.

విద్యార్థులకు క్రీడాపోటీలు

మహబూబ్‌నగర్ క్రీడలు: శ్రీసరస్వతీ విద్యాపీఠం పాలమూరు విభాగ్ ఆధ్వర్యంలో స్థానిక బండమీదిపల్లిలోని శిశుమందిర్‌లో సోమవారం జిల్లాస్థాయి క్రీడాపోటీలు (ఖేల్‌ఖూద్) నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షుడు యుగేందర్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాల నుంచి అఖిలభారత స్థాయి వరకు ప్రతి ఏడాది విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



విద్యార్థులకు బహుమతులుఅందజేసిన ప్రతినిధులు